

# చంటి

శ్రీనివాస రావు

సూరీడు పడమటి దిశకు దిగిపోతున్నాడు. ఆహారాన్వేషణ కోసం వెళ్లిన పక్షులు బారులు, బారులుగా తమ గూళ్లకు బయలుదేరాయి.

చల్లని గాలికి అలలు, అలలుగా తలలు ఆడిస్తున్న వరి పైరులు ఎటు చూసినా పచ్చదనమే. ప్రశాంతతకు ప్రతీకగా ఉంది ఆ గూడెం!

కొడుకు కోసం ఆతృతగా ఎదురు చూస్తోంది మల్లమ్మ. 'కొడుకు పొద్దువాల కుండానే వచ్చేవాడు. అలాంటిది చీకటిపడుతున్నా ఇంకా ఇంటికి రాలేదు. పట్టణంలో రద్దీ ఎక్కువ. కుర్రాడికి ఏమన్నా జరిగిందో, ఏమో!!' ఆ ఆలోచన రాగానే ఆమెలో కంగారు ఎక్కువైంది.

"తాడి చెట్టు తల్లీ కాదు... తాగనోడు మొగుడూ కాదు..." తూలుకుంటూ వచ్చాడు మానరయ్య...

"ఏందే! ఈదిలో నిలబడి ఎదురు సూత్తన్నావు. నా గురించేంది?" కినుక్కున నవ్వాడు మానరయ్య.

"ఛీ. నీ యవ్వా! ఎన్నిసార్లు తిట్టినా ఆ సారా తాగడం మానవు కదా?" కోపంగా అంది మల్లమ్మ.

"ఎందుకు మానను! ఓ ఇస్కీ సీసా వట్రా. అప్పుడు సారా తాగితే ఒట్టు" నవ్వుతూ చెప్పాడు మానరయ్య.

"తమిళనాడు లాగా మన రాష్ట్రంలో కూడా సారా రద్దు సేత్తే సరి" అంది మల్లమ్మ.

"ఏం దేవ్. నీకు కూడా బయట ఇసయాలు సానా తెలుత్తున్నాయి. ఇదంతా మన కుర్ర నాకొడుకు పెబావ మన్నమాట!" ఆశ్చర్యపోయాడు మానరయ్య.

మానరయ్య పక్కకొచ్చి కూర్చుంది మల్లమ్మ.

మల్లమ్మకు దగ్గరగా జరిగి నడుం మీద చేయి వేశాడు మానరయ్య.

"ఇప్పుడు సరసం ఏంది. చెయి తీయి?" కసిరింది మల్లమ్మ.

"ఏందంతలా సిటపటలాడి పోతన్నావు!"

"చంటిగాడు ఇంక బడి నుండి రాలేదు మావా!" బాధగా చెప్పింది మల్లమ్మ.

"ఈ మాత్రం దానికే బెంబేలెత్తిపోతా వేంది. వత్తాడు" బీడీ అంటించుకుంటూ చెప్పాడు.

దూరంగా భుజానికి సంచి వేలాడేసుకుని భారంగా వస్తున్న చంటిని చూడగానే ఒక్క ఉదుటున లేచి వాడికి ఎదురెళ్లి పుస్తకాల సంచి అందుకుంటూ అడిగింది -

"ఏందిరా గట్లాగున్నావ్? ఆలస్యం అయినాదని నేను ఎంత కంగారుపడుతున్నానో తెలుసా!"

చంటి మౌనంగా నడుస్తున్నాడు. వాడి ముఖం ఎత్తి చూసింది మల్లమ్మ. వాడి కళ్లలో నీళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"ఏడుస్తున్నా వేందిరా?" మల్లమ్మ ప్రశ్నించింది.

"పరీక్ష ఫీజు కట్టడానికి రేపే ఆఖరి రోజు" ఏడుస్తూ చెప్పాడు చంటి.

"నీ దగ్గర సొమ్మేం లేదేటి?" భార్యని అడిగాడు మానరయ్య.

"నా కెప్పుడన్నా ఇచ్చావేంది. కూలీ పని చేసి సంపాదించినదంతా ఏ రోజుకు ఆ రోజు తాగుడుకే తగలేస్తున్నావు."

మానరయ్యకి చాలా బాధ కలిగింది. కూలీ పని చేసుకుని ఇంటి కొస్తుంటే దారిలో ఉంది సారా కొట్టు. ఏ రోజు కారోజు తాగుడు మానేయాల్లనుకుంటాడు తను. కాని, ఆ కొట్టును చూడగానే అనుకున్నదంతా మరచి పోయి అటువైపు పోతాడు. పొద్దుటి నుంచి సాయంత్రం వరకు చమటోడ్చి సంపాదించిన డబ్బు కాస్త అర గంటలో అయిపోతుంది. అది తాగగానే బాధంతా ఎగిరిపోయినట్లనిపిస్తుంది. పాట పాడుకుంటూ ఇంటికి బయలు దేరుతాడు. ఇంటికొచ్చేసరికి నగం నిషా తగ్గిపోతుంది. పెళ్లాం తిట్లతో మొత్తం నిషా తగ్గిపోతుంది. అప్పుడు మొదలవుతుంది ఆకలి. భోజనానికి లేవబోతుంటే పొయ్యి మీద ఖాళీ కుండ కనిపిస్తుంది. పెళ్లాం తనకేసి కోపంగా చూస్తుంది. తను గింజలు తేకపోతే అది మాత్రం కూడు ఎలా వండుతుంది? అప్పుడు మనసులో జ్ఞానం ప్రవేశిస్తుంది. ఇక రేపటి నుండి తాగకూడదు అనుకుంటాడు. కానీ మళ్లీ మామూలే.

ఆలోచనల నుండి తేరుకున్నాడు మానరయ్య.

"ఎంతగావాలేంటి?" అడిగాడు మానరయ్య.

"ముప్పయ్ రూపాయలు" ఏడుస్తూ చెప్పాడు చంటి.

"ముందు ఆడికి కూడెట్టు. నేను ఆలోచిస్తా."

గిన్నెలో అన్నమంతా చంటికి పెట్టింది మల్లమ్మ.

"మా ఇద్దరి భోజనం అయిపోయి నాది" అబద్ధమాడింది మల్లమ్మ.

"నాకు ఇంత వద్దు" నగం అన్నం తీసి వక్క గిన్నెలో పెట్టాడు.

వాడికి తెలుసు అమ్మ. అయ్య ఇంకా భోజనం చేయలేదని.

"ఇంత ఆలస్యం అయిందేమిరా?" చంటి తల ఆప్యాయంగా నిమురుతూ అడిగింది మల్లమ్మ.

"రేపు పరీక్ష ఫీజు కట్టాలిగా! న్కూలు వదలగానే యాదయ్య కొలిమికి వెళ్లి వాడికి సాయం చేసినా. పది రూపాయలు ఇచ్చినాడు. ఇంక ఇరవై రూపాయలు కావాలి."

అప్పుడు చూసింది యాదమ్మ చంటి చేతులకేసి. ఎర్రగా కందిపోయి ఉన్నాయి. తినడానికి అవస్థపడుతున్నాడు.

చంటిని అక్కున చేర్చుకుని తానే ఆప్యాయంగా తినిపించింది.

"నా క్కూడా కూడు పెట్టు" మానరయ్య వచ్చి కూర్చున్నాడు.

"ఈడి సేతులు చూసి నావా! ఫీజు కోసం కొలిమిలో పనిజేసినాడంట. కొడుక్కి ఫీజు కట్టలేని బతుకులు మనవి" మల్లమ్మ ఏడుస్తోంది.

"మన కెందుకొచ్చిన నదువులే అంటే, నువ్వు ఇని పించుకోవాయె. ఉద్యోగాలు వస్తా ఏంటి? ఉద్యోగం రాకపోతే అంత చదువు నదివి ఆడు కూలీ పనికి పోగలడా? ఎందుకూ కాకుండా పోతాడు. ఆడు నదివితే, ఉద్యోగం చేత్తే నాకు మాత్రం ఆనందం గాదా? పరిస్థితులను అర్ధం చేసుకోయే" బాధగా చెప్పాడు మానరయ్య.

"అలా అనకు మావ. ఈడు బాగా సదవాల. కలక్టేరు కావాలి! ఈడు మన బతుకులో వెలుగు నింపాల. ఈ గూడెంలో వీడు ఒక్కడే సదువుతున్నాడు.




**ఘాటు**

***కొడుకు: ప్రతి రోజు ఎనిమిది గంటలకు టీ.వీ.లో నుండి ఘాటు వస్తుంది. ఎందుకని.***


***తండ్రి: అది గుంటూరు మిరవకాయల వారి నమయం కదా అందుకని.***

**భాస్కర భ్రమరాంబ [తిరుపతి]**

ఈ సంవత్సరంలో న్కూలు సదువు అయిపోతాదంట. మనాడు మళ్లీ సంవత్సరం కాలేజీకి పోతాడంట" ఆమెలో ఆనందం పొంగి పొర్లింది. అంతలో పరీక్ష ఫీజు గుర్తుకు వచ్చి ఆనందం కాస్తా చల్లారి పోయింది.

"ఇరవై రూపాయలు రాత్రికి రాత్రి ఎలా వస్తాయి" ఆమె తీవ్రంగా ఆలోచిస్తోంది.

"కరణం గారింటిలో చింతపండు వలవడానికి పోతున్నా వస్తావా?" వీధిలో నుండి అరచింది పక్కింటి రావులమ్మ. మల్లమ్మ ఒక్క ఉదుటున లేచింది. "నువ్వు అన్నం పెట్టుకు తిను మావా. నువు పడుకోరా చంటి.



**జంతు నిఘంటువు**

**భాషా** నిఘంటువులను చాలా చూశాం. జంతువుల పేర్లను, వాటి వివరాలను తెలునుకోవాల్సిన అవసరం మనికి కుందంటూ ఒక శాస్త్రజ్ఞుడు నిఘంటువును రూపొందించాడు. హంగరీ దేశానికి చెందిన లస్ ఙ్లోగ్ స్మాన్ లక్షా ఏభై వేల జంతువుల పేర్లు - వాటి వివరాలతో వన్నెండు నంపుటాలు గల జంతువుల నిఘంటువును తయారుచేశాడు. ఏడు భాషలలో ఈ పుస్తకంను తయారుచేయడానికి ఙ్లోగ్ స్మాన్‌కు 30 నంవత్సరాలు పట్టిందట. ప్రపంచం మొత్తంమీద జంతువుల మీద వెలువడిన నిఘంటువు ఇదేనని చెప్పవచ్చు. బయాలజీ అభ్యానకులు, బోధకులకు ఈ నిఘంటువుతో ఉపయోగ ముండవచ్చును.

**పట్నం శేషంశెట్టి [నంద్యాల]**

డబ్బులు నే తెస్తా."

చంటికి నిద్ర రావడంలేదు. ఆలోచిస్తున్నాడు. తన కోసం అమ్మ ఎంత కష్టపడుతోందో! బాగా చదివి పదవ తరగతి ఫస్ట్ క్లాసులో పానవ్వాలి" దృఢంగా నిర్ణయించుకున్నాడు చంటి.

తల్లి వచ్చి లేపే వరకూ చంటికి మెలకువ రాలేదు.

"ఇదిగో ఇరవై రూపాయలు. త్వరగా న్కూలుకు వెళ్లి కట్టిరా" చంటి తల్లి కళ్లలోకి చూశాడు. రాత్రంతా నిద్రలేకపోవడం వలన మల్లమ్మ కళ్లు ఎర్రగా ఉన్నాయి. వాడికి చాలా బాధకలిగింది.

"కొడుకు పరీక్షకు తాను డబ్బు ఇవ్వలేకపోయాడు. రాతిరంత అది [పెళ్లాం] కష్టపడకపోతే తాను ఎక్కడి నుండి తెచ్చేవాడు?! తనకు ఈ ఊళ్లో ఎవరూ అప్పివ్వరు. ఛ... వెధవ బతుకు" తనని తాను నిందించుకున్నాడు మానరయ్య.

★ ★ ★ ★

మూడు నెలలు కాల గర్భంలో కలసిపోయాయి.

"ఏందిరా కోడి కూయకుండ లేచినావు?" అని అడిగింది మల్లమ్మ కొడుకుని.

"ఇవాళ మా పరీక్షా ఫలితాలు వస్తాయి. పట్నం వెళ్లి పేపరు కొనుక్కొస్తాను."

"క్లాను వస్తుందంటావా?"

"తప్పకుండా వస్తుంది" ధైర్యంగా చెప్పాడు చంటి.

"తొందరగా వచ్చి, శుభవార్త సెప్పాల."

చంటి పట్నం వెళ్లి పేపరు కొని నెంబరు చూశాడు. ఫస్ట్ క్లాస్‌లో పానయ్యాడు తను. చాలా ఆనందం కలిగింది చంటికి. "తన జీవిత లక్ష్యం కలెక్టరు కావాలి. అమ్మ కోరిక తీర్చాలి" భవిష్యత్తు గురించి ఆలోచించుకుంటూ ఆనందంగా ఇంటి ముఖం పట్టాడు.

చేల గట్ల మీద పేపరు పట్టుకుని పరిగెత్తుతూ కనిపించిన వాళ్లందరికీ తాను ఫస్ట్ క్లాస్‌లో పానయ్యానని చెపుతూ - ఇంటికి చేరుకున్నాడు చంటి.

వాకిలి నిండా జనం. అందరినీ తోసుకుంటూ వెళ్లాడు. ఎదురుగా తండ్రి శవం. తల్లి భోరున ఏడుస్తోంది.

చంటి చేతిలో పేపర్ జారిపోయింది.

"నీ అయ్య ఇక లేడురా... మాయదారి కల్తీ సారా నీ అయ్య పేణాలు తీసిందిరా." మల్లమ్మ చంటిని చూసి గుండెలు బాదుకుంటూ ఏడ్చింది.

"నే పానయ్యానయ్యా! ఫస్ట్ క్లాస్‌లో పానయ్యానయ్యా" పిచ్చిగా అరుస్తూ తండ్రి శవం మీదపడి భోరున విలపించాడు చంటి.

పది రోజులు గడిచాయి.

పల్లె ప్రజల సహకారంతో ఆ పది రోజులూ గడిచాయి. మల్లమ్మ చిక్కి శల్యమైంది. గుమ్మం పక్కన కూర్చుని నిరాశగా శూన్యంలోకి చూస్తోంది మల్లమ్మ. చంటి ఒక నిర్ణయానికి వచ్చాడు. పాక చూరుకున్న తండ్రి కొడవలి తీసుకుని కరణంగారి పొలానికేసి బయలుదేరాడు. ఎప్పటిలానే పొద్దుపోయింది. ఛంటి దూరంగా చేలగట్ల మీద నుంచి కర్రల మోపు నెత్తిన పెట్టుకుని రావడం మల్లమ్మ చూసింది.

"పుస్తకాలతో రావలసిన వీడు, పొలం నుంచి వస్తున్నాడు. కలెక్టరు అవుతాడు అనుకున్నోడు కట్టెలు మోస్తున్నాడు." మల్లమ్మ నిరాశగా నవ్వింది. నవ్వు పెద్దదై, మరింత పెద్దదై పిచ్చిగా నవ్వుతోంది. ●